



# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU



ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699



అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 222, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శుక్రవారం, 26-01-2024

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015



# స్వాతంత్ర్య సమరయోధుల ఆకాంక్షలు నెరవేరేనా ?

























- స్వాతంత్ర్య సమరయోధుల ఆకాంక్షలు నెరవేరేనా ?
- 75వ గణతంత్ర దినోత్సవంపై రివ్యూ

**రాజధాని వార్తలు, డెస్క్:** బ్రిటీష్ పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత భారత పౌరులందరిని ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి.. స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి.. రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటుచేశారు. దీనిద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేద్కర్ నియమితులయ్యారు.

## రాజ్యాంగా రూపకల్పన

భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. రాజ్యాంగ రచన 1949లో పూర్తయినా.. రెండు నెలలు తర్వాత 1950 జనవరి 26 నుంచి దానిని అమల్లోకి తెచ్చారు. దీంతో భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దీనినే మనం గణతంత్ర దినోత్సవం లేదా రిపబ్లిక్ డేగా జరుపుకుంటున్నాం. గణతంత్ర రాజ్యంలో ప్రజలందరికీ సమాన అవకాశాలు, సంక్షేమం, స్వేచ్ఛ, పౌరుల శ్రేయస్సు, సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది.

## తొలిగణతంత్ర దినోత్సవం

తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. 1950 జనవరి 26 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, సమ న్యాయాన్ని హక్కుగా పొందారు.

## దేశజనాభా

ప్రపంచదేశాలలో భారతదేశం 142 కోట్ల పైగా జనాభాతో మొదటి స్థానంలో, వైశాల్యంలో ఏడవస్థానంలో గల అతి పెద్ద స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య దేశం. మనదేశం 29 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలు కలిగి, పార్లమెంటరీ వ్యవస్థ గల ఒక సమాఖ్య. అత్యధిక సైనిక సామర్థ్యం కలిగి ఉన్న దేశాలలో ఒకటిగా, అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన దేశాలలో ఐదవదిగా ఉంది. దక్షణాసియాలో ఏడు వేల కిలోమీటర్లకు పైగా సముద్రతీరం కలిగి, ఉపఖండములో అధిక భూ భాగం గల దేశం. అనేక చారిత్రక వాణిజ్య రహదారులను కలిగి ఉంది.

భారతదేశంలో అనేక భౌతిక, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక తారతమ్యాలున్నాయి. భారతదేశంలో ఆనాది నుంచి అనేక మతాలు, జాతులు, కులాలు,భాషలు, ఆచారాలు, సంప్రదాయాలు ఉండటంతో భౌగోళిక బిన్నత్వంలో ఏకత్వంగల దేశంగా గుర్తింపు పొందింది. రాజ్యాంగం ప్రకారం అధికారం లెజిస్లేచర్, న్యాయవ్యవస్థ, నిర్వహణ వ్యవస్థల ద్వారా అమలవుతుంది. భారత దేశపు శాసన వ్యవస్థలో ద్విసభా పద్ధతి ఉంది. ఎగువ సభను రాజ్య సభ అని, దిగువ సభను లోక్ సభ అని అంటారు. లోక్ సభ సభ్యులను ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. రాజ్య సభ సభ్యులు ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఎన్నుకోబడతారు.

## న్యాయవ్యవస్థ

న్యాయవ్యవస్థలో పరమోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు, అప్పిలేట్ కోర్టులు, హైకోర్టులు ఉంటాయి. కోర్టులకు సూచనలు, ఆదేశాలు, రిట్లు ఇచ్చే అధికారం ఉంది. రిట్లలో హెబియస్ కార్పస్, మాండమస్, నిషేధం, కోవారంటో, సెర్టియోరారి అనే వివిధ ప్రక్రియలు ఉన్నాయి. భారతీయ కోర్టులు రాజకీయ జోక్యం లేని స్వతంత్ర సంస్థలు. న్యాయ వ్యవస్థకు, శాసన వ్యవస్థకు అరుదుగా ఏర్పడే ఘర్షణను రాష్ట్రపతి మధ్యవర్తిత్వం వహించి నివారిస్తారు.

## అభివృద్ధి పథంలో భారత్

74 ఏళ్ల గణతంత్ర దేశంలో భారతదేశం తన రూపురేఖలను సమూలంగా మార్చుకోగలిగింది. మౌలిక సదుపాయాలు పెరిగాయి. స్వాతంత్ర్యం నాటికి 0.399 మిలియన్ కిలోమీటర్ల రోడ్డు రవాణా కలిగిన మన దేశంలో 2015 నాటికి 4.70 మిలియన్ కిమీకు పెంచుకున్నాం. ప్రపంచంలోనే అతిపెద్ద రవాణా వ్యవస్థగల దేశంగా గుర్తింపుపొందింది. ఆర్టికల్ 51ఏ ద్వారా రాజ్యాంగంలో సైంటిఫిక్ టెంపర్ కలిగిన విద్యావిధానాన్ని అమలు చేశాం..

తద్వారా దేశం స్వాతంత్ర్యం పొందేనాటికి గుండుసూది కూడా తయారు చేసుకోలేని స్థితి నుంచి ప్రస్తుతం సైన్స్, టెక్నాలజీ, పరిశోధన, అంతరిక్షం, కమ్యూనికేషన్ల వ్యవస్థలో అగ్రరాజ్యాలకు ధీటుగా అభివద్ధి చెందాం. రక్షణ వ్యవస్థలో దేశీయ యుద్ధవిమానాలను ప్రవేశపెట్టాం. చంద్రయాన్, మిషన్ టు మార్స్, సూర్యునిపైకి ఆదిత్య శాటిలైట్ ను విజయవంతంగగా ప్రయోగించాం. అతి తక్కువ ఖర్చుతో ప్రయోగాలను సక్సెస్ చేసి ప్రపంచదేశాలను అవాక్కు చేసిన ఘనత మన సైంటిస్టులది.

## పంచవర్ష ప్రణాళికలు

మన నేతలు 1951లో పంచవర్ష ప్రణాళికను అమలు చేయడంతో వ్యవసాయం, సైన్స్, మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, పరిశోధనల్లో ప్రగతిపథంలో నడపగలిగాం..స్వాతంత్ర్యం పొందిన తొలి దశాబ్దంలోనే ఉన్నత విద్యాలయాలు, లేబొరేటరీలు, పరిశోధనా సంస్థలను దేశవ్యాప్తంగా నెలకొల్పారు. వాటిలో ముఖ్యమైనవి కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (%జూ×=%)ను 1942లో, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ (DAE) ని 1954లో, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (DRDO) ను 1958లో, ది డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ని 1971లో, డిపార్ట్ మెంట్ ఆఫ్ స్పేస్ ను 1972లో, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎన్విరాన్ మెంట్ ను, 1980లో నెలకొల్పారు.

## హరిత, శ్వేత విప్లవాలు

1976లోనే హరిత , శ్వేత విప్లవాల ద్వారా పంటదిగుబడులు, పాల ఉత్పత్తిసాధించాం. భారతీయ వ్యవసాయ పరిశోధన ద్వారా గోధుమలో అనేక రకాలను రూపొందించారు. 1980 ల్లో పసుపు, నీలి విప్లవాల ద్వారా వంటనూనెల్లో స్వయం సమృద్ధిని, చేపల పెంపకం, ఉత్పత్తిలో రెండవ దేశంగా నిలిపారు. 1990లో బంగారు విప్లవం ద్వారా హనీ, హార్టీకల్చర్ అంటే తేనే, పండ్లు, కూరగాయలు, ఔషధ మొక్కల పెంపకానికి ప్రోత్సాహం ఇస్తున్నారు.

## రవాణా సౌకర్యాలు

దేశం స్వాతంత్ర్యం సాధించే సమయానికి అరకొరగా ఉన్న విమాన సర్వీసులు ప్రస్తుతం రోజుకు 6 నుంచి ఆరున్నర వేలకు పెరిగింది. దాదాపు ఐదు లక్షలమందిని ప్రతిరోజు చేరవేస్తోంది. అనేక ప్రైవేటు సంస్థలు కలసి 1953లో ఇండియన్ ఎయిర్ లైన్స్ గా రూపొందింది. అంతర్జాతీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాగా రూపొందింది. 2030 నాటికి 30 లక్షల మంది ప్రయాణీకులను చేరవేసే సంస్థగా పౌరవిమానయాన సంస్థను రూపొందించాలని భారత ప్రభుత్వం భావిస్తోంది.

## రైల్వేలు

1950 నాటికి 8,120 ఆవిరి యంత్రాల రైళ్లు, 72 విద్యుత్ రైళ్లు, మరో 17 డీజిల్ రైళ్లు ఉండేవి. 2022 నాటికి రైల్వేలు బాగా అభివృద్ధి చెంది 10 లక్షల పైగా ఉద్యోగులతో రోజుకు 22,593 రైళ్లు 10 లక్షలమంది ప్రయాణీకులను 203.88 లక్షల టన్నుల సరకును చేరవేస్తున్నాయి. ఒకే యాజమాన్యంలో నడుస్తున్న ప్రపంచంలోనే అతిపెద్దద రవాణా వ్యవస్థ ఇదే.. భారత్ ప్రపంచంలోనే 6వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది.

## పేదరికం

అయినప్పటికీ భారతదేశం పేదరికంలో ఉండటానికి 7 ప్రధాన కారణాలు చెప్పవచ్చు. 1. సామాజిక అసమానతలు.2 లింగవివక్ష 3 కులమత,ప్రాంతీయ విభేదాలు 4. నిరక్షరాస్యత,5 అధిక జనాభా 6. వనరుల పంపిణీలో అసమానతలు 7. రాజకీయ వ్యవస్థ ముఖ్య కారణాలు

## రైతుల ఆత్మహత్యలు

హృదయ విదారక విషయం ఏమంటే దేశానికి అన్నం పెట్టే రైతులు రోజుకు 30 మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. 2014 నుంచి 2022 వరకు 1,00471 మంది రైతులు అప్పులతో ఆత్మహత్యకు పాల్పడ్డారని జాతీయ నేర గణాంకాల నివేదిక తెలిపింది. పరిశ్రమల మూసివేతతో కార్మికులు రోడ్డున పడ్డారు. ఆందోళన కలిగించే వార్త ఏమంటే 2022 నాటికి మన దేశ శ్రామిక శక్తి 3.8 మిలియన్లకు పడిపోయింది. పారిశ్రామిక ఉద్యోగాలు 7.6 మిలియన్లు, తయారీ రంగ ఉద్యోగాలు 4.1 మిలియన్లు, నిర్మాణ పనులు 2.9 మిలియన్లు తగ్గాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం ఏడాదికి 100 రోజుల పని కల్పించాల్సి ఉండగా, 2015 నుంచి ప్రతి ఒక్కరికీ 48 రోజుల పని మాత్రమే లభించడంతో పేదరికం మరింత ఎక్కువవుతోంది. గత ఎనిమిదేళ్ల నుంచి మరో 7 కోట్ల 60 లక్షల మంది నిరుపేదలయ్యారని ఆర్థికవేత్త సంతోష్ మల్హోత్రా తెలియచేశారు. చిన్న, మధ్యతరహా కంపెనీలు గత పదేళ్లలో సుమారు 5 లక్షల కంపెనీలు మూత పడ్డాయని, పార్లమెంటులో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా శాఖల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడంతో యువతను నిరుద్యోగం వెంటాడుతోంది. నిరుద్యోగంలో భారత్ ప్రపంచంలోనే మొదటిస్థానంలో ఉందని ప్రపంచ బ్యాంకు మాజీ ప్రధాన ఆర్థికవేత్త కౌశిక్ బసు తెలిపారు. దేశంలో అసమానతలు విపరీతంగా పెరుగుతున్నాయని రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్ రఘురాం రాజన్ హెచ్చరించారు.

## యువత

యువత పెడదారి పట్టకుండా ప్రస్తుతం వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలి. మరీ ముఖ్యంగా రైల్వేలో ఖాళీలు భర్తీ చేయకపోవడంతో తరచూ ప్రమాదాలకు లోనై అనేక మంది చనిపోతున్నారు.. మరి కొందరు దివ్యాంగులుగా మారుతున్నారు. యువతలో నైపుణ్యాలు పెంచి వారిని వారి కాళ్లపై నిలబడేలా ప్రభుత్వం ప్రోత్సహించాలి. లేకుంటే ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించే వరల్డ్ ఎకనామిక్ ఔట్ లుక్ కథనం ప్రకారం 2025 నాటికి భారతదేశం పేదరికంలో బంగ్లాదేశ్ కంటే దిగజారుతుందన్న హెచ్చరికను గుర్తుంచుకోవాలి. ప్రభుత్వం యువతను తీర్చిదిద్దే విషయంలో యుద్ధప్రాతిపదికగా చర్యలు చేపట్టాలని దేశపౌరులు, సామాజిక వేత్తలు కోరుకుంటున్నారు.

## దినదిన గండం నూరేళ్ల ఆయుష్షుగా మధ్యతరగతి బతుకులు..

భారతదేశంలోని మధ్యతరగతి కుంటుంబాలు ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. రోజురోజుకు అధికమయ్యే నిత్యావసర ధరలు, పెరగని జీతాలతో జీవన పోరాటం సమస్యాత్మకంగా మారుతోంది. రోజూ డీజిల్, పెట్రోల్ రేట్లు పెరగడం.. అధిక విద్యుత్ బిల్లులు, తినేపదార్థాలతో సహా అన్ని వస్తువులపై పన్నులతో మధ్యతరగతి కుటుంబాలు అప్పుల ఊబిలో చిక్కుకుని పేదవర్గాల్లో కలుస్తున్నాయి. ఉదాహరణకు 2014 లో క్రూడాయిల్ ధర 100 డాలర్లు అప్పటి గ్యాస్ సిలిండర్ ధర రూ. 400 అయితే 2016 నుంచి క్రూడాయిల్ ధర తగ్గుతోంది. ప్రస్తుతం దాని ధర 79 డాలర్లుండగా గ్యాస్ ధర మాత్రం రూ. 1150గా ఉంది.

మధ్యతరగతి వారి సంపాదనలో అధికభాగం పిల్లల చదువులకు, అనారోగ్యాలకు ఖర్చవుతోంది. కుటుంబంలో ఎవరికైనా ఒక్కరికి జబ్బులు సోకితే సర్కార్ దవాఖానాల్లో సరైన సదుపాయాలు లేకపోవడంతో కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి జీవితకాలం అప్పులుతీర్చవలసి వస్తోంది. పులిమీద పుట్రలా కరోనా వైరస్ ప్రజ్వరిల్లడంతో అనేక మధ్యతరగతి కుటుంబాలు నిరుపేద కుటుంబాలుగా మారిపోయాయి.

## పేదరికం

పనుల కోసం వలసలు వెళ్లిన కుటుంబాల పరిస్థితి మరింత దారుణంగా మారింది. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలు చాలా వరకు వారి అభిరుచులు, ప్రతిభను త్యాగం చేస్తూ.. ప్రతి విషయంలోనూ రాజీ పడుతూ జీవించాల్సి వస్తోంది. ఆదాయం అతి తక్కువగా ఉండటమే దీనికి కారణం. ఉచిత విద్య , వైద్యం అందిస్తే పేద, మధ్యతరగతి వర్గాలకు ఊరటగా ఉంటుంది. వాస్తవానికి ఆ బాధ్యత కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలదే..

## విదేశీ విధానం

విదేశీ విధానం మరింత కట్టుదిట్టంగా ఉండాలి. చైనాతో కలిగి ఉన్న సుమారు 3,500 కిమీ సరిహద్దులో అనేక చోట్ల


rajadhanivartalu.com
9440662699



మిగతా 3లో

# ఆయూబ్ ఖాన్ ను మచిలీపట్నం - పార్లమెంటు అభ్యర్థిగా...





- **ఆయూబ్ ఖాన్ ను మచిలీపట్నం (బందరు) పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించండి**

- **కృష్ణాజిల్లా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా ముస్లిం అభ్యర్థి అయూబ్ ఖాన్ ని ప్రకటించాలని ముస్లిం సంఘాలు కోరాయి.**

మచిలీపట్నం-పెడన : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం అభ్యర్థిగా పెడన నియోజవర్గం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ ఖాన్ పేరుని ప్రతిపాదిస్తే చాలా సంతోషకరమన్నారు. అందరు కలిసి గెలిపించుకుంటామని వారు తెలిపారు. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ముస్లిం మైనార్టీలకు దాదాపు 4 లక్షల ఓట్లు ఉన్నాయన్నారు. ఇక్కడి మచిలీపట్టణం ప్రాంతం నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క ముస్లిం అభ్యర్థిని పార్లమెంటుకు పంపలేదని, ఏ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థినైనా ముస్లిం సోదరులు గతంలో సహకరించి గెలిపించారని వారన్నారు.

అదేవిధంగా అన్ని సామాజిక వర్గాలు అండగా నిలబడి ముస్లిం మైనార్టీ అభ్యర్థిని గెలిపించాలని ముస్లిం సంఘాలు ఆశిస్తున్నామన్నారు.

మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా అయూబ్ ఖాన్ పేరును అన్ని ముస్లిం మైనార్టీ సంఘాలు బలపరుస్తున్నాయన్నారు. కావున ఇతరులు కూడా ముస్లిం అభ్యర్థి అయూబ్ ఖాన్ కు అండగా ఉండాలని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నామని ముస్లిం నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి, పఠాన్ కరీముల్లా ఖాన్, షేక్ బాబు, మౌలానా మహమ్మద్ జహీర్, ఉల్ ఖాదరి బక్షు గౌస్, ఆసిఫ్ తదితర ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మచిలీపట్టణం ప్రాంతం ప్రజా సేవలో అయూబ్ ఖాన్ అయన మాటల్లోనే...

- 1987 జూనియర్ కళాశాల సాధించటంలో ప్రముఖ పాత్ర పోషించటం

- 1990లో పెడన పట్టణంలో పర్యావరణ పథకం అమలు ద్వారా మంజూరైన మొదటి సిమెంట్ రోడ్డు వేయటంలో మాదాటి నర్సింహారెడ్డి, మున్సిపల్ మంత్రి పేర్నికృష్ణ మూర్తి గారితో కలిసి ప్రధాన పాత్ర పోషించిన అయూబ్ ఖాన్

- 1991లో 26-7-1994న విధ్యుత్తు సబ్‌స్టేషన్‌ను అప్పటి మంత్రివర్యులు ధర్మాన ప్రసాద రావు ను ఆహ్వానించి ఎమ్మెల్యే ప్రేర్నికృష్ణ మూర్తి గారితో కలిసి సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించాను

- డ్రింకింగ్ వాటర్ - త్రాగు నీరూ సాధన కమిటీలో సభ్యునిగా ఉంటూ 1990లో ప్రభుత్వం ద్వారా డ్రింకింగ్ వాటర్ స్కిమ్ సాధించాము

- మే 9 1990లో తుఫాను సమయంలో కౌన్సిలర్ గా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉంటూ తుఫాను వల్ల ప్రభావితమైన లోతట్టు ప్రాంతాల ప్రజలను షెల్టర్‌లకు తరలించి, ఆహార, వసతి ఇంకా వైద్య సదుపాయాలను అందించే కార్యక్రములో భాగ స్వామ్యం ద్వారా ప్రజలకు సేవ చేయటం

- కౌన్సిలర్‌గా నవంబర్ 15 1998లో పిహెచ్‌సి (పబ్లిక్ హెల్త్ సెంటర్) మంజూరు చేసి , ఇంకా అమలు పర్చటంలో కీలక పాత్ర పోషించిన అయూబ్ ఖాన్

- అప్పటి పురపాలక శాఖ మంత్రివర్యులు మాధవరెడ్డి, పార్లమెంటు సభ్యులు కావురు సాంబశివరావు, శాసన సభ్యులు అంబటి బ్రాహ్మణయ్య గారితో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ త్రాగునీరు పథకం అమలుకు DCC సభ్యునిగా మున్సిపల కౌన్సిలరుగా సహకరించటం

- బషీర్‌బాగ్ చౌక్‌లో ప్రజల తరుపున విద్యుత్ ఆందోళనలో పాల్గొన్నాను. అప్పుడు సెప్టెంబర్ 2000 లో తలకు గాయం కావడంతో MEDWIN ఆసుపత్రిలో చేరటం జరిగింది

- 2000లో ఏపీ అసెంబ్లీ ప్రతిపక్షనేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి అనేక ప్రజా సంబంధిత కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. అప్పుడు ప్రజా అందోళన కార్యక్రమంలో పాల్గొన్న అయూబ్ ఖాన్

- 2002లో కోస్తా జాతీయ రహదారి సాధన కమిటీ ప్రధాన కార్యదర్శిగా, మచిలీపట్నం పోర్టు సాధన కమిటీ కార్యదర్శిగా రిలే నిరహర దీక్షల కార్యక్రమాల లో ప్రధాన పోషించిన అయూబ్ ఖాన్

- 24-4-2005లో జిల్లా కాంగ్రెస్ ప్రధాన పదవి నిర్వహణ

- దివంగత ముఖ్యమంత్రివర్యులు శ్రీ డాక్టర్ వై.యస్.రాజశేఖర రెడ్డి గారితో కలిసి నగారా బాటలో పాల్గొన్న అయూబ్ ఖాన్

- 2005లో మున్సిపల్ కౌన్సిలర్‌గా పోటీ చేసి 15వ వార్డుకు కౌన్సిలర్‌గా ఎన్నిక

- మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నిక

- ఎమ్మెల్యే పేర్నినాని తొ(బందర్) మచిలీపట్నం రోడ్-బంటుమల్లి రోడ్డు-గుడివాడ రోడ్డు నుంచి 100 అడుగుల బైపాస్ రోడ్డుకు ప్రతిపాదించడంతో ప్రభుత్వ మార్కెట్ విలువ ప్రకారం భూసేకరణచేయించి, సేకరించిన భూములకు సంబంధించిన రైతులతో సమావేశం నిర్వహించి ఈ రహదారిని %చీూ%216 రోడ్డు అధికారులు నిర్మించేలా ప్రయత్నం

- 2007లో ఎమ్మెల్యే పేర్ని నానితో కలిసి రిజర్వాయర్ కోసం ప్రతిపాదన చేసి, ప్రజా అవసరాలు & పట్టణ కార్యకలాపాల అభివృద్ధి కోసం నీటి పనుల కోసం 3 రిజర్వాయర్లను మంజూరు చేయించే ప్రయత్నము చేశాను

- 2008లో మెట్ట రైతుల అవసరాలు కోరకు మార్కెట్ యార్డ్ నందు రైతు మార్కేట్ ఏర్పాటు నకు కీలక పాత్ర పోషించాను. మున్సిపాలిటీ కంపోస్ట్ యార్డు కూడా మంజూర కోరకు కృషి

- 2009లో ఐతవరం గ్రామం నందు వసంత నాగేశ్వరరావు(మాజీ హోంమంత్రి) ఇంటిలో ఎమ్మెల్యే అభ్యర్థి కోసం చర్చ జరిగింది, అక్కడ నేను కూడా ఎమ్మెల్యే సీటు కోసం ప్రయత్నం

- జోగి రమేశ్ ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి శ్రీ డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఆదేశాలు జారీ చేశారు. పెడన పట్టణ కార్యకలాపాలకు నాకు బాధ్యత అప్పగించిన దివంగత ముఖ్యమంత్రి శ్రీ డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి. నాకు రాజకీయ అవకాశాలు కల్పించి ప్రజలకు సేవచేసే హామీ ఇచ్చారు.

- 2009లో మున్సిపాలిటీ ఆదాయ అవసరాలను పూరించడం, 5-12-2009న 32.15 లక్షల IDSMT గ్రాంట్‌తో మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసి 23-09-2010న ప్రారంభించటంలో కీలక పాత్ర

- 29 నవంబర్ 2010న ఎంపీ వై.ఎస్. జగన్మోహన్గరెడ్డి గారు కాంగ్రేస్ పార్టీకి రాజీనామా చేసి లోక్ సభ స్థానానికి రాజీనామా చేయడంతో నేను (అయూబ్ ఖాన్) ఫ్లోర్ లీడర్ కౌన్సిల్ పదవికి కాంగ్రేస్ కూడా రాజీనామా చేశాను.

- శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారీని అనుసరించి ఆయనకు మద్దతు ఇచ్చాను.

### 2010 నుండి నేను (అయూబ్ ఖాన్) పాల్గొన్నా కార్యక్రమ వివరాలు

- లక్ష్య దీక్ష:
రైతులు, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 2010 డిసెంబర్ 21 నుంచి డిసెంబర్ 23, 2010 వరకు విజయవాడలో జగన్ 48 గంటల దీక్ష చేపట్టారు.

- జలదీక్ష:
న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, కృష్ణా ట్రిబ్యునల్ తీర్పుకు నిరసనగా ఆయన న్యూఢిల్లీలో 24 గంటల దీక్ష చేపట్టారు.

- జన దీక్ష:
విశాఖపట్నంలో పెట్రోల్ ఛార్జీల పెంపునకు నిరసనగా జనవరి 22, 2011న ఒకరోజు దీక్ష

- హరిత యాత్ర:
రావులపాలెం నుంచి పోలవరం వరకు పోలవరం ప్రాజెక్టును తక్షణమే చేపట్టాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ 2011 ఫిబ్రవరి 7 నుంచి 2011 ఫిబ్రవరి 10 వరకు నాలుగు రోజుల పాటు హరిత యాత్రను చేపట్టారు.

- ఫీజు పోరు:
విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 18, 2011 ఫిబ్రవరి 24, 2011 నుంచి ఒక వారం ఫీజు పోరును జగన్ చేపట్టినప్పుడు నా మద్దతు ప్రకటించాను

- రైతు దీక్ష:
రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మే 15, 2011 నుంచి మే 17, 2011 వరకు మూడు రోజుల దీక్ష చేపట్టారు

- సాగు పోరు:
వ్యవసాయానికి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జగన్ 2011 జూన్ 13న చిత్తూరులో ఒకరోజు ధర్నా చేపట్టారు

- మహా ధర్నా:
రైతుల కోసం జగన్ 2011 అక్టోబర్ 1న విజయవాడలో ఒకరోజు మహా ధర్నా చేపట్టారు

- పోరు:
వ్యవసాయానికి విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా జగన్ అక్టోబర్ 11, 2011న వైఎస్ఆర్ జిల్లాలో కరెంట్ పోరు చేపట్టారు

- ఫీజు పోరు: విద్యార్థులకు ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 2012 జనవరి 4న ఒంగోలు కలెక్టరేట్ వద్ద జగన్ ధర్నా చేపట్టారు

- రైతు దీక్ష:
రైతుల సమస్యల పరిష్కారం కోసం నిజామాబాద్‌లోని ఆర్మూర్‌లో జనవరి 10, 2012 నుంచి జనవరి 12, 2012 వరకు మూడు రోజుల దీక్ష చేపట్టారు

- బట్టల వ్యాపారుల కోసం ధర్నా:
నరసరావుపేటలో 2012 జనవరి 27న బట్టల వ్యాపారులపై వ్యాట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ జగన్ ధర్నాలో పాల్గొన్నారు

- ఓ చేనేత దీక్ష:
అనంతపురం జిల్లా దర్మవరంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జగన్ 2012 ఫిబ్రవరి 12 నుంచి 2012 ఫిబ్రవరి 14 వరకు మూడు రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టారు

- విద్యుత్ ధర్నా:
విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా 2012 ఏప్రిల్ 3న పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో జగన్ ధర్నాలో పాల్గొన్నారు

- విభజనకు నిరసనగా:
రాష్ట్ర విభజనకు నిరసనగా జగన్ చంచల్‌గూడ సెంట్రల్ జైలులో 2013 ఆగస్టు 25 నుంచి 31 ఆగస్టు 2013 వరకు ఏడు రోజుల నిరాహార దీక్ష చేపట్టారు. దీంతో పోలీసులు ఆస్పత్రికి తరలించారు

- సమైఖ్యాంధ్ర దీక్ష:
రాష్ట్ర విభజనకు నిరసనగా జగన్ 2013 అక్టోబర్ 5 నుంచి అక్టోబర్ 9 వరకు లోటస్ పాండ్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు, దానిని పోలీసులు భగ్నం చేశారు

- చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ జగన్ డిసెంబర్ 5, 2014న విశాఖపట్నం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు

- రైతు దీక్ష:
రైతుల కోసం తణుకులో జనవరి 31, 2015 నుండి ఫిబ్రవరి 1, 2015 వరకు రెండు రోజుల దీక్ష చేపట్టారు

- ఓ సమర దీక్ష:
మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మోసపూరిత స్వభావాన్ని ఎత్తిచూపుతూ జూన్ 3, 2015 నుండి జూన్ 4, 2015 వరకు రెండు రోజుల దీక్ష చేపట్టారు

- రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జగన్ 2015 ఆగస్టు 10న జంతర్ మంతర్ వద్ద ధర్నాకు దిగారు

- రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం రైతుల నుంచి బలవంతంగా భూములు సేకరించడాన్ని నిరసిస్తూ 2015 ఆగస్టు 26న %జ=ణూ% కార్యాలయం వద్ద దీక్ష చేపట్టారు

- టంగుటూరు పొగాకు బోర్డు కార్యాలయం వద్ద పొగాకు రైతులకు ఎంఆర్‌పి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2015 సెప్టెంబర్ 30న ఓ రోజు ధర్నా చేపట్టారు

- ప్రత్యేక కేటగిరీ హోదా కోసం నిరవధిక నిరాహార దీక్ష:
రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2015 అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 13 వరకు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు

- పోలీసులు దీక్షను భగ్నం చేశారు
ఎస్సీ ఎస్టీ డిమాండ్ చేస్తూ 2016 మే 10న కాకినాడ కలెక్టరేట్ వద్ద ఒకరోజు ధర్నా చేశారు

- కడప, కర్నూలు, గుంటూరులో ఓదారపు యాత్రలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అనుసరించాను

- శ్రీ వై యస్ జగన్మోహన్ రెడ్డి గారు చే పట్టిన ఇదుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నాను

- విద్యాభ్యాసం :
మచిలీపట్నం హిందూ కళాశాల - ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ, జూనియర్ కళాశాల శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఇంటర్

**- అయూబ్ ఖాన్ తో రాజధాని వార్తలు ప్రతినిధి ముఖాముఖి**

# స్వాతంత్ర్య సమరయోధుల ఆకాంక్షలు నెరవేరేనా ?

(1వ పేజీ తరువాయి)

ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే.. కరాకోరం పాస్ నుంచి చుమర్ వరకు ఉన్న తూర్పు లడఖ్ లో 65 పోస్టులుండగా, దానిలో 25 పోస్టులను చైనా ఆక్రమించుకొని పికెట్లు ఏర్పాటు చేసిందని భారత నిఘా సంస్థ రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన వార్షిక సమావేశంలో ఆరాష్ట్ర డీజీపీ వెల్లడించారు. చైనా 38 వేల కిలోమీటర్ల మేరకు భారత్ భూభాగంలోకి చొచ్చుకొచ్చిందని నివేదికలు చెబుతున్నాయి. సరిహద్దుల్లో కంచె లేకపోవడం సరైన పెట్రోలింగ్ లేకపోవడమే ఇందుకు కారణంగా ఆంగ్ల దిన పత్రిక ది హిందూ వెల్లడించింది.

### దిగజారుతున్న భారత్ ర్యాంకులు

అభివృద్ధి సూచీలో భారత్ ర్యాంకు 132, శ్రీలంక 73, చైనా 79, బంగ్లాదేశ్ 129, పాకిస్తాన్ 161, కాగ ఆకలి సూచీలో 121 దేశాల జాబితాలో భారతదేశ స్థానం 107కు దిగజారింది. ఆకలి నుంచి అవినీతి వరకు పత్రికా స్వేచ్ఛ నుంచి ద్రవ్యోల్బణం వరకు మనస్థాయి దిగజారింది.

దేశంలో 22. 4 కోట్ల మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు కోడిగుడ్డు, మాంసం బహిరంగ విక్రయాలను నిషేధించి వారి పరిస్థితిని మరింత దిగజార్చుతున్నాయి. కేంద్రం చపాతీపై 5 శాతం పరోటాపై 18 శాతం జీఎస్టీలు విధించడం పేద , మధ్యతరగతులను ఆర్థిక సంక్షోభంలోకి నెడుతోంది. 2014లో డాలర్ విలువ రూ 60 కాగ ప్రస్తుతం రూ. 82 కు పెరిగింది. పదేళ్లలో దేశం అప్పు 56 లక్షల కోట్ల నుంచి రూ. 155. 6 లక్షల కోట్లకు పెరిగింది.

### శాంతి భద్రతలు

దేశంలో శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడుతోంది. మరీ ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు భయం గుప్పిట్లో బ్రతుకుతున్నాయి. మణిపూర్ లో ప్రజలకు భద్రత కల్పిస్తున్న సైన్యం పై మిలిటెంట్లు తెగబడుతున్నా..అక్కడి ప్రజలను ఊచకోత కోస్తున్నా.. అత్యధిక సైనిక శక్తిగల మన దేశం కఠిన చర్యలు చేపట్టడంలో వెనకడుగు వేస్తోంది.

### ముగింపు

ఎన్నో విషయాల్లో మనం ముందువరుసలో ఉన్నా.. మరెన్నో విషయాల్లో బాగా వెనుకబడటం దేశప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. దీనిని నివారించేందుకు క్షేత్రస్థాయిలో మన రాజ్యాంగాన్ని అమలు చేసి పౌరుల శ్రేయస్సుపై ప్రతి ఒక్కరికీ భరోసా కల్పించాలి. ప్రజలందరి సంక్షేమం లక్ష్యంగా నాయకులు పనిచేయాలి. ఇది ఎన్నికల సమయం కాబట్టి దేశ పురోభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నవారినే గెలిపించాలి. అప్పుడే ప్రపంచదేశాలలో మనదేశానికి గుర్తింపు గౌరవం పెరుగుతుంది. జై ..భారత్...

# ఏపీ ఓటర్ల తుది జాబితా

**రాజధాని వార్తలు, అమరావతి:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఏపీ ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. రాష్ట్రంలోని నియోజకవర్గాల వారీగా ఎన్నికల సంఘం ఓటర్ల వివరాలను అందుబాటులో ఉంచింది. నియోజకవర్గాల వారీగా పీడీఎఫ్ ఫైళ్లను ఎన్నికల సంఘం వెబ్ సైట్ లో అప్లోడ్ చేసింది. గతేడాది అక్టోబర్ 27న ఓటర్ల ముసాయిదా జాబితాను ఈసీ విడుదల చేసింది.

### ముసాయిదాపై విమర్శలు

ఈ డ్రాఫ్ట్ పై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. జీరో డోర్ నెంబర్తో భారీగా ఓట్లు ఉన్నాయని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి. ఇటీవల ఏపీలో పర్యటించిన ఈసీ బృందం దృష్టికి రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని తీసుకెళ్లాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఓటర్ల తుది జాబితా రూపకల్పనపై జాగ్రత్తలు తీసుకున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. తిరుపతి ఉపఎన్నికల్లో భారీగా ఓటరు గుర్తింపు కార్డులను డౌన్లోడ్ చేసి నకిలీ కార్డ్లు సృష్టించడంపై ఈసీ సీరియస్ అయింది. ఈ ఘటనపై ఐఏఎస్ అధికారిని సస్పెండ్ కూడా చేసింది. మరికొంత మంది అధికారులపై సైతం వేటుపడింది. అయితే తుది ఓటర్ల జాబితాలో కూడా తప్పులు ఉంటే ఎలాంటి చర్యలు ఉంటాయో అని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

ఏపీలో 4.07 కోట్ల ఓటర్లు

ఏపీలో మొత్తం 4.07 కోట్ల మంది ఓటర్లున్నారని ఇటీవల సీఈవో ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 1.99 కోట్లు, మహిళా ఓటర్లు 2.07 కోట్లని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 5.8 లక్షల మందికి ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఏపీలో వంద సంవత్సరాలు పైబడిన వృద్ధులు 1174 మంది ఉన్నారన్నారు. వారికి ఓట్ ఫ్రంట్ హోమ్ అవకాశం కల్పిస్తామన్నారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే వారు 7.88 లక్షల మంది ఉన్నారన్నారు. ఇటీవల ఏపీలో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు వివిధ పార్టీలు అందించిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే బోగస్ ఓట్ల విషయంలో చర్యలు తీసుకున్నామన్నారు. ఏపీలో 5.64 లక్షల బోగస్ ఓట్లను గుర్తించి తొలగించిందని తెలిపారు. ఈ మార్పులు చేర్పులు పూర్తవడంతో ఇవాళ ఏపీ ఓటర్ల తుది జాబితా విడుదల చేసింది.

RAJDHANIVARTALU.COM

## మెగాస్టార్ చిరంజీవి కి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకి శుభాకాంక్షలు తెలియ చేసిన మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ





**రాజధాని వార్తలు, అమరావతి:** మన తెలుగు జాతి ఔనత్యాని దేశమంతటా తెలియచేసిన మన దేశ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మన తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అక్కినేని నాగేశ్వరరావు గారి తరువాత చిరంజీవి గారు అత్యున్నతమైన పద్మవిభూషణ్ అవార్డులను దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమశాఖ,సమాచార మరియు సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలియచేసారు...

సినీపరిశ్రమకు మూడు దశాబ్దాలకు పైగా సేవలందిస్తున్న చిరంజీవి గారు, స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి సేవలందిస్తున్న వెంకయ్య నాయుడు, తమదైన శైలిలో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు ముందుంటున్న ఇరువురు మన తెలుగువారే కావడం వారు పద్మవిభూషణ్ అవార్డుల దక్కించుకోవడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు...



వెంకయ్యనాయుడు కి, చిరంజీవి కి మంత్రి అవార్డు దక్కించుకోవడం పట్ల శుభాకాంక్షలు తెలియచేసారు

## ఘనంగా 14వ జాతియ ఓటర్ల దినోత్సవం

ఓటు హక్కు వినియోగించుకోలేనివారు మిగిలిన ప్రజల ఓట్లతో ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థిని ప్రశ్నించే అధికారం కోల్పోతారని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. గురువారం కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ సర్కిల్ ( పాత లక్ష్మీ టాకీస్ ) నుండి జిల్లా పరిషత్ వరకు ప్రజలతో ఓటు విలువ, ప్రాధాన్యత అంశాల నినాదాలతో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం జిల్లా పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ఎంతో అందంగా తీర్చిదిద్దిన రంగురంగుల రంగవల్లికలను కలెక్టర్ పరిశీలించారు. తర్వాత జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ప్రసంగాన్ని, విలువిద్యలో ఆసియా క్రీడోత్సవంలో బంగారు పతాక విజేత జ్యోతి సురేఖ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవడం గురించి వివరంగా తెలిపారు ఈ రెండు వీడియోలను బిగ్ స్క్రీన్ ద్వారా అందరూ వీక్షించారు. అనంతరం సభలో పాల్గొన్న వారందరి చేత ఓటు ప్రతిజ్ఞ చేయించారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఎంతో ఉత్తేజపూరితంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు ఎంత పవిత్రమైనదో విధిగా తెలుసుకోవాలన్నారు.

# వైఎస్ షర్మిలా రెడ్డి... PCC చీఫ్

ఎవరో నాకు కితాబు ఇస్తే నా విలువ ఎక్కువ కాదు. కితాబు ఇవ్వక పోతే నా విలువ తక్కువ కాదు.నేను వైఎస్సార్ రక్తం

రాజశేఖర్ రెడ్డి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అయినప్పుడు ఆయన బిడ్డ వైఎస్ షర్మిలా రెడ్డి కాకుండా ఎలా పోతుంది.మనవడు రాజారెడ్డి కి ఆపేరు పెట్టింది.నిజం ఎప్పుడు నిలకడగా నిలుస్తుంది..వైఎస్సార్ ఆశయాల కోసమే నేను కాంగ్రెస్ లో చేరాను. నా దగ్గరి మనుషులు కూడా ఎన్నెన్నో మాట్లాడుతున్నారు

చాలా విచిత్రంగా మాట్లాడుతున్నారు

నా పాదయాత్ర గురించి తప్పుగా మాట్లాడుతున్నారు

భారతమ్మ చేయాలని అనుకున్న పాదయాత్ర నేను చేశానట

నా స్వార్థం కోసం పాదయాత్ర చేశానట

జైల్లో అధికారి చెప్పాడట

దమ్ముంటే అప్పటి జైలు అధికారి తో ఈ విషయం చెప్పించ గలరా ?

దేవుడు మీద ప్రమాణం చేయగలరా ?

ఆ రోజు ఏం జరిగిందో నేను ప్రమాణం చేసి చెప్పగలను

నాకు నేనుగా ఎప్పుడు పాదయాత్ర చేయలేదు

నన్ను అడిగితే తప్పా నేను పాదయాత్ర చేయలేదు

మేము అక్రమ సంపాదన కి స్కెచ్ వేశామని చెప్తున్నారు

జగన్ రెడ్డి అధికారంలో వచ్చిన తర్వాత కేవలం ఒక్క సారి మాత్రమే విజయమ్మ గారితో మాత్రమే వెళ్ళాను

నా భర్త అనిల్ ఒక్క రోజు కూడా జగన్ రెడ్డి గారిని కలవలేదు

తప్పుడు నిందలు వేయాలని చూస్తే పైన దేవుడు ఉన్నాడు

జగన్ గారు ముఖ్యమంత్రి కావాలని నిస్వార్థంగా కోరుకున్న

దమ్ముంటే ఇది నిజమో కాదో అమ్మ విజయమ్మ తో చెప్పించండి

## కోడికత్తి శ్రీనుకు న్యాయం చేయాలంటే...

◆ కోడికత్తి శ్రీనుకు న్యాయం చేయాలంటే సమతా సైనిక్దళ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ కాన్ఫెరెన్స్, సమావేశంలో పాల్గొన్న తెదేపా పొలిట్బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, సిపిఐ రామకృష్ణ, పోతుల బాలకోటయ్య

కోడికత్తి కేసును ఎన్ఐఏ నిశితంగా విచారణ చేస్తే ఇందులో ఏ1 ముద్దాయి జగన్ మోహన్ రెడ్డే

-వర్ల రామయ్య : తెదేపా పొలిట్బ్యూరోసభ్యులు

ఆంధ్రరాష్ట్రంలో అంటరానితనం విశృంఖలంగా ఉంది. కానీ, అది బహిర్గతం కాకుండా రాజకీయ మేలి ముసుగు దానిపైన కప్పబడి ఉందని వర్ల రామయ్య అన్నారు. కోడికత్తి శ్రీనుకు న్యాయం చేయాలంటూ సమతా సైనిక్ దళ్ విజయవాడలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వర్ల రామయ్య పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని ఆశపడ్డ ఒక దళిత యువకుడు ఐదేళ్లుగా జైల్లో మగ్గిపోవడం అంటరానితనమే. జనుపల్లి శ్రీను అనే దళిత యువకుడికి బెయిల్ రాకపోవడం అంటరానితనం తప్ప మరోటి కాదు. కోడికత్తి శ్రీను ఇతర అగ్రవర్ణాలకు చెందిన యువకుడైతే ఇన్నేళ్లు జైల్లో మగ్గిపోయేవాడు కాదు. ఇతర కుల సంఘాల మాదిరి దళిత సంఘాలకు ఆర్థిక స్వావలంభన ఉండదు గనుకనే కోడికత్తి శ్రీను ఐదేళ్లుగా జైల్లో ఉన్నాడు.

భారతదేశ న్యాయ చరిత్రలో 307 సెక్షన్ కింద ఆరోపణ ఎదుర్కొంటూ రిమాండ్ ఖైదీగా ఐదేళ్లు జైల్లో ఉండటం ఎక్కడా, ఎన్నడూ జరగలేదు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ముఖ్యమంత్రి పీఠం అదిష్టించడానికి జగన్ మోహన్ రెడ్డి చేసిన కుట్రలో శ్రీను బలైపోయాడు. అధికారంలోకి రావడానికి జగన్ రెడ్డి తొక్కిన అడ్డదారులకు కోడికత్తి శ్రీను ఉదంతం ఒక మంచి ఉదాహరణ. జగన్ మోహన్ రెడ్డిని ఎవరో చంపబోయినట్లుగా...చావు తప్పి కన్ను లొట్టబోయినట్టుగా ఒక 'స్టేజ్ మేనేజ్డ్ డ్రామా' క్రియేట్ చేశారు. ఎన్ఐఏ ఈ కేసు దర్యాప్తును నిశితంగా విచారనణ చేసినట్లైతే కోడికత్తి కేసులో ప్రధాన ముద్దాయి జగన్ మోహన్ రెడ్డే. ఈ కేసులో జగన్ మోహన్ రెడ్డి కోర్టుకు హాజరై సాక్ష్యం ఎందుకు చెప్పడం లేదో అర్థం కావడం లేదు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం కోసం శ్రీను అనే దళిత బిడ్డను వాడుకున్నాడు గనుక జగన్ మోహన్ రెడ్డిని ఏ1 గా చేర్చాలి.

## టీడీపీ-జనసేన పొత్తుపై జగన్ కుయుక్తులు -కింజరాపు అచ్చెన్నాయుడు

సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తల ప్రచారంలో జగన్ రెడ్డి గోబెల్స్ ని మించిపోయాడు. టీడీపీ-జనసేన సీట్ల కేటాయింపులో నీచ రాజకీయానికి తెరలేపాడు. దురుద్దేశంతో తప్పుడు నివేదికలు విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేకెత్తించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇలాంటి నీచ రాజకీయాలను ప్రజలు సహించరని జగన్ రెడ్డి గుర్తించాలి. టీడీపీ-జనసేన సీట్ల కేటాయింపు పేరుతో వైసీపీ నేతలు నకిలీ లేఖ విడుదల చేశారు. ఇందులో ఎటువంటి వాస్తవం లేదు. ఈ విషయాన్ని ప్రజలు, తెలుగుదేశం జనసేన శ్రేణులు నమ్మొద్దు. తప్పుడు ప్రచారాలతో బతికే జగన్ రెడ్డి తుప్పు వదిలించే జాబితా త్వరలో అధికారికంగా విడుదల చేస్తాం. అంత వరకు ప్రజలు పార్టీ శ్రేణులు జగన్ రెడ్డి తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి.

## ఈవో ధర్మారెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిపై సీబీఐ విచారణ జరగాలి

◆ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య: హైకోర్టు జడ్జికి రూ.2కోట్ల విలువైన వజ్రాలు పొదిగిన వాచ్ ఇవ్వజూపిన వ్యవహారంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిపై సీబీఐ విచారణ జరగాలి

జగన్ రెడ్డి తన కేసుల నుంచి బయటపడేందుకు వీరిద్దరి ద్వారా జడ్జిని ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించారు

ఈ వ్యవహారంలో జగన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి

గాలి జనార్ధన్ రెడ్డి బాటలోనే జగన్ రెడ్డి పయనిస్తున్నారు

టీటీడీ ఈవో ధర్మారెడ్డి కింగ్ ఆఫ్ లాబయింగ్, పైరవీ సామ్రాట్: వర్ల రామయ్య

జగన్ రెడ్డి పలు కేసుల్లో ముద్దాయి. కాలం, కర్మం సరిగా కలిసిరాకపోతే, విచారణ సరిగా సాగితే యావజ్జీవ శిక్ష పడుతుంది. ఆయన కేసుల నుంచి బయటపడేందుకు ఎక్కని గడప లేదు, మొక్కని దేవుడు లేడు. నానా గడ్డి తినైనా ఈ కేసుల నుంచి బయటపడాలని ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే 2021 ఏడాది కరోనా సమయంలో ఏపీ హైకోర్టు జడ్జికి ఇద్దరు పెద్ద మనుషులు టీటీడీ ఈవో ధర్మారెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఓ గిఫ్ట్ ఇవ్వబోయారు. వజ్రాలు పొదిగిన బంగారు వాచ్ అది. రూ.2 కోట్లపైనే దాని విలువ ఉంటుంది. ఢిల్లీలో పిలవని పేరంటానికి వెళ్లి ఆయనకు బంగారు వాచ్ ఇవ్వబోయారు. ఆయన నిజాయతీపరుడు కాబట్టి జగన్ రెడ్డి తరపున లంచం ఇవ్వబోయిన ఆ ఇద్దరిపై మండిపడ్డారు. లంచం ఇవ్వజూపిన ఇద్దరిపై సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేశారు. 2021లో జరిగింది ఇప్పుడు బయటకు వచ్చింది. దీనిపై జగన్ రెడ్డి సమాధానం ఇవ్వాలి. సుప్రీంకోర్టు కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. సీబీఐతో సుప్రీంకోర్టు విచారణ జరిపించాలి కదా.

గతంలో గాలి జనార్ధన్ రెడ్డి కూడా బెయిల్ పై బయటకు రావడానికి జడ్జికి రూ.100 కోట్ల లంచం ఇవ్వడానికి ఒప్పందం జరిగింది. అన్న దారిలోనే జగన్ రెడ్డి వెళ్తున్నారు. జడ్జి గారికి వజ్రాల రిస్ట్ వాచ్ రూపంలో 2 కోట్ల లంచం ఇవ్వాలని చూడటం ఆయనను ప్రలోభపెట్టడమే కదా. జగన్ రెడ్డిపై సీబీఐ, ఈడీ కేసులు ఉన్నాయి. గాలి జనార్ధన్ రెడ్డికి, జగన్ రెడ్డికి ఏంటి తేడా? ఇద్దరూ ఒక్కటే కదా. వ్యవస్థలను మేనేజ్ చేసుకుని బతకడమేనా? జగన్ రెడ్డి కేసుల్లో ఈ వాయిదాలేంటి? ముఖ్యమంత్రి కోర్టులో బాల్ ఉంది. సమాధానం చెప్పాలి. దొంగకు తేలుకుట్టినట్లు సీఎం వ్యవహరిస్తున్నారు. హైకోర్టు జడ్జికి టీటీడీ ఈవో ధర్మారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రూ.2 కోట్ల విలువైన వజ్రాల రిస్ట్ వాచ్ లంచం ఇవ్వజూపిన వ్యవహారంలో సీబీఐతో సుప్రీంకోర్టు ఎందుకు విచారణ జరిపించలేదు? మీ మౌనానికి కారణాలేంటి? ఇప్పటికైనా హైకోర్టు జడ్జి ఫిర్యాదుపై సీబీఐ విచారణ జరిపించాలి. జడ్జి రాసిన లేఖపైనా విచారణ జరిపించకపోతే న్యాయం ఎక్కడ? టీటీడీ ఈవో ధర్మారెడ్డి కింగ్ ఆఫ్ లాబీయింగ్. పైరవీ సామ్రాట్. అతని బతుకంతా అంతే. తిరుమలకు వచ్చే ప్రతి వ్యక్తిని ప్రసన్నం చేసుకునే వ్యక్తి ధర్మారెడ్డి. ఢిల్లీలో వైఎస్ కుటుంబానికి పైరవీలు చేస్తుంటాడు. వివేకా కూతురు వైఎస్ సునీతను హోం సెక్రటరీ దగ్గర సమావేశం పెట్టించింది ధర్మారెడ్డే. రఘురామకృష్ణంరాజు వ్యవహారంలో మిలటరీ ఆసుపత్రిని మేనేజ్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ధర్మారెడ్డి లాంటి వ్యక్తి టీటీడీలో ఉండటం సిగ్గుచేటు. పైరవీకారుడు టీటీడీ ఈవోగా ఉండొచ్చా? ఢిల్లీ కంటోన్మెంట్ లో పనిచేస్తున్నప్పుడు ఆయనపై 14 సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి. ఇలాంటి వ్యక్తి టీటీడీలో ఉండొచ్చా? టీటీడీ డాలర్ల కుంభకోణంలో ధర్మారెడ్డి పీఏ ఆత్మహత్య చేసుకోలేదా? మీ ఆటలు ఇక సాగబోవు. ఈ వ్యవహారంతో మీరు అవుట్. లంచం తీసుకున్నవారికంటే ఇచ్చినవారు కూడా నేరస్థులే. కేసు రిజిస్టర్ చేసి ఇద్దరినీ అరెస్ట్ చేయాలి. రెండు కోట్లు ఎవరి ఇన్ కమ్ ట్యాక్స్ రిటర్న్ లో చూపించారో తేలాలి. జగన్ రెడ్డి దగ్గర తీసుకెళ్లారా, లేదా దేవుడి ఖాతాలో తీసుకెళ్లారో తేలాలి. మీ స్వామి జగన్ రెడ్డిపై భక్తితో మా స్వామి ఏడుకొండల వాడి రిస్ట్ వాచ్ కొట్టేశారా? సీబీఐతో విచారణ జరిపించాలి.

## జగన్ రెడ్డి ధన దాహానికి...

◆ జగన్ రెడ్డి ధన దాహానికి సహకార రంగం బలి. రూ.1000కోట్ల సొసైటీల సొమ్ము ముఖ్యమంత్రి ఖజానాకు చేరింది

◆ కోర్టులు చెప్పినా వినకుండా.. ఓటమి భయంతో సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా జగన్ రెడ్డి నచ్చిన వారిని నామినేట్ చేసి, తన దోపిడీని కొనసాగిస్తున్నాడు.

◆టీడీపీ-జనసేన గెలుస్తాయన్న భయంతోనే ఎన్నికల నిర్వహణకు జగన్ సాహసించడం లేదు

జగన్ రెడ్డి ధనదాహానికి రాష్ట్ర సహకార రంగం బలైపోయిందని, తనపార్టీవారు, నచ్చినవారిని సహకార సంఘాల్లో నామినేట్ చేయడం ద్వారా ముఖ్యమంత్రి రూ.1000కోట్ల సొసైటీ సొమ్ము కాజేశాడని టీడీపీ సీనియర్ నేత, పార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెప్పారు.

" జగన్ రెడ్డి ధనదాహానికి సహకార రంగం బలైపోయింది. నిధులు పక్కదారి పట్టించి స్థానిక సంస్థలు సహా, అన్ని వ్యవస్థల్ని చిన్నాభిన్నం చేసినట్టే ముఖ్యమంత్రి సహకారరంగాన్ని నిర్వీర్యం చేశాడు. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు, అధికారుల్ని నామమాత్రంగా మార్చి స్థానిక సంస్థల్ని నిర్వీర్యం చేసినట్టే, తనకు నచ్చిన వారిని సహకారసంఘాల్లో నియమిస్తూ ఆ వ్యవస్థని కూడా కోలుకోలేని విధంగా దెబ్బతీశాడు. కోర్టులు చెప్పినా, నాలుగేళ్లుగా సహకా ర సంఘాల్లో ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా మూడేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించాల్సిన సొసైటీ ల్లో, నచ్చినవారిని నామినేట్ చేసి, సహకార బ్యాంకుల సొమ్ముని దోచేస్తున్నాడు. గోడౌన్ల పేరుతో, ఆర్బీకేల ముసుగులో సొసైటీల నిధుల్ని పక్కదారి పట్టిస్తున్నాడు. జగన్ రెడ్డి నియమించిన వారే సహకార సంస్థల సొమ్ముని పక్కదారి పట్టిస్తున్నారు. కనీసం ధాన్యం తాలూకా డబ్బులు కూడా రైతులకు చెల్లించకుండా సొసైటీలు నిర్వీర్యం కావడం నిజంగా బాధాకరం. రైతులకు సకాలంలో ఇవ్వాల్సిన లోన్లు, ఇతర సొమ్ము ఇవ్వలేని దుస్థితికి సహకార సంఘాలు రావడానికి కారణం జగన్ రెడ్డి, అతని పరివారం సాగిస్తున్న దోపిడీనే. ఆఖరికి ఈ ముఖ్యమంత్రి సొసైటీల సొమ్ముని కూడా తన రంగులపిచ్చికి తగలేశాడు.

◆ సహకార సంఘాల సొమ్ము రూ.1000 కోట్లు ముఖ్యమంత్రి ఖజానాకు చేరింది

నాలుగున్నరేళ్లలో సహకార సంఘాలు, సొసైటీలలో జరిగిన వ్యవహారాలపై ఆడిటింగ్ జరిపించి, తప్పులు జరిగిన చోట, తప్పుచేసిన వారిపై ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోలేదు?న్యాయస్థానాలు చెప్పిన చోట కూడా ముఖ్యమం త్రి ఇంతవరకు విచారణ జరిపించి సొమ్ము తిన్నవారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ముఖ్యమంత్రే దొంగయితే ఇక చర్యలేముంటాయి? అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తుంటే, ముఖ్యమంత్రి తనకు అందాల్సిన సొమ్ము తనకు అందుతోందని నామినేషన్ల పద్ధతిలోనే కార్యక్రమాలన్నీ జరిపిస్తున్నాడు. కేంద్ర ప్రభుత్వ సూచనలు కూడా అమలు చేయకుండా, కేంద్రంనిధుల్ని కూడా పక్కదారి పట్టిస్తున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా సహకార రంగంలోని అవకతవకలపై సమగ్ర విచారణ జరగాలి. ఇప్పటివరకు 1000కోట్లరూపాయల సహకార సంఘాల సొమ్ము ముఖ్యమంత్రి సొంత ఖజానాకు చేరింది. జగన్ నిర్వాకం, సహకార సొసైటీల నిర్వీర్యంతో రైతులు దారుణంగా నష్టపోయారు. రాష్ట్రవ్యాప్తంగా సహకారం రంగంలో అవినీతి, అక్రమాలు తప్ప ఏమున్నది గర్వకారణం అనే పరిస్థితి. నష్టాల్లో ఉన్న 7000లకు పైగా సొసైటీలు మూసేసి కొత్త సొసైటీలు ఏర్పాటుచేస్తానన్నహామీ కూడా జగన్ అమలుచేయలేదు. సహకార రంగం నిర్వీర్యంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆఖరికి రైతులకు పంటల నష్ట పరిహారం ఇవ్వలేక, ముఖ్యమంత్రి వేలకోట్ల నష్టాన్ని వందలకోట్లుగా తగ్గించి చూపాడు. పాల డెయిరీలను అమూల్ కు కట్టబెట్టి, రాష్ట్ర సంపదను అమూల్ కు దోచిపెట్టిన జగన్ రెడ్డి పాడిరైతుల్ని కూడా మోసగించాడు.

టీడీపీ-జనసేన గెలుస్తాయన్న భయంతోనే జగన్ రెడ్డి ఎన్నికల నిర్వహణకు సాహసించడం లేదు

ఖాళీగా ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో ఎన్నికలు పెట్టడానికి కూడా జగన్ జంకుతున్నాడు.ఓటమి తప్పదన్న భయంతోనే జగన్ రెడ్డి ఎక్కడా, ఎలాంటి ఎన్నికలు నిర్వహించడం లేదు. 151 మంది ఎమ్మెల్యేలు, దాదాపు 30 మంది ఎంపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు అన్నీ తనచేతిలో ఉన్నా జగన్ రెడ్డి సహకార సంఘాల ఎన్నికలకు ఎందుకు మొగ్గుచూపడు? ఏ విధమైన ఎన్నిక జరిపినా, టీడీపీ-జనసేన గెలుస్తాయన్నభయంతోనే ఎన్నికల నిర్వహణకు జగన్ సాహసించడం లేదు." అని బుచ్చయ్య చౌదరి ఎద్దేవాచేశారు.

BUY / SELL
CAPITAL
AMARAVATI LPS
PLOTS
9440662699

rajadhanivartalu.com

9440662699

# RAJADHANI CLASSIFIEDS Ad. Call

## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699


# ముస్లిం మైనార్టీ నేత అయుబ్ ఖాన్ కు వైఎస్ఆర్సిపి మచిలీపట్నం పార్లమెంటు సీటు ఇవ్వాలి






- **ముస్లిం మైనార్టీ రిజర్వేషన్ పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ కరిముల్లా ఖాన్**

**రాజధాని వార్తలు,** చల్లపల్లి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పెడన పట్టణానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షులు ఆయుబ్ ఖాన్ కు మచిలీపట్నం పార్లమెంటు వైసిపి సీటు కేటాయించాలని ముస్లిం మైనార్టీ రిజర్వేషన్ పోరాట సమితి ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ కరిముల్లా ఖాన్ డిమాండ్ చేశారు.

అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లి పట్టణంలోని ముస్లిం చైతన్య వేదిక కార్యాలయంలో ముస్లిం మైనార్టీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పఠాన్ మాట్లాడుతూ అయుబ్ ఖాన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన గత రెండేళ్లుగా మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని అవనిగడ్డ, మచిలీపట్నం, పేడన, పామర్రు, గుడివాడ, గన్నవరం, పెనమలూరు శాసనసభ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి హర్ దిల్ మే వైయస్సార్ హమ్ సబ్ జగన్ కే సాత్ హై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. ఆయా శాసనసభ నియోజకవర్గాలలో ఉన్న మసీదులు, దర్గాలు, ఈద్గాలను సందర్శించి కమిటీ పెద్దలను కలిసి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను వివరించి వైసిపి పటిష్టత కోసం విశేష కృషి చేశారని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి 2012 సంవత్సరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి ఇప్పటివరకు పార్టీ నిబంధనలు కట్టుబడి చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తున్న అయూబ్ ఖాన్ కు వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ సీటు కేటాయించాలని ముస్లిం మైనార్టీ రిజర్వేషన్ పోరాట సమితి తరుపున డిమాండ్ చేస్తున్నట్లు పఠాన్ తెలిపారు.

వైయస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఓదార్పు యాత్రలో ఆయనతోపాటు భాగస్వాములయ్యారని తెలిపారు. 2012-19 మధ్యకాలంలో వైయస్ జగన్ పిలుపు మేరకు అప్పటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అనేక ఆందోళన కార్యక్రమాలకు నాయకత్వం వహించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారని గుర్తు చేశారు. స్థానిక టిడిపి నాయకులు అనేక అక్రమ కేసులు బనాయించి వేధింపులు గురి చేసిన వైయస్ జగన్ తో పాటు నడిచిన అయుబ్ ఖాన్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పించాలని పఠాన్ కరీముల్లా ఖాన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ ముస్లిం చైతన్య వేదిక కార్యదర్శి అబ్దుల్ అజీజ్, ముస్లిం చైతన్య వేదిక జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ సత్తార్, ఉ పాధ్యక్షులు ముస్లిం చైతన్య వేదిక నాయకులు వాచ్ షాప్ ముజీబ్, సయ్యద్ రఫీ, అహ్మద్, ఎలక్ట్రీషన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

rajadhanivartalu.com



Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan